JAYABHERIDAILY.COM

తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి | శనివారం 23-08-2025
Medchal - Malkajgiri | Saturday 23-08-2025

jayabherinews

సంపుటి : 02 | సంచిక : 90 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 90 | Pages : 8 | ₹: 5

భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, లోక్‌సభ మాజీ సభ్యుడు, కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగిన సురవరం చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తుచేసుకున్నారు.
వారి మరణంతో దేశం ఒక గొప్ప ప్రజాస్వామిక వాదిని కోల్పోయిందని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు. సురవరం కుటుంబ సభ్యులు, అభిమానులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.





అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసిందని, ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారని ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. బీహార్‌లోని గయాలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. అక్కడ ఆయన మాట్లాడుతూ.. జైలు నుంచి ఎందుకు ప్రభుత్వాన్ని నడపాలి అని ఆయన ప్రశ్నించారు. జైలు పాలైన పీఎం, సీఎం, మంత్రులెవరైనా.. తమ పదువులు కోల్పోయే రీతిలో ఆ రాజ్యాంగ సవరణ బిల్లును ఉద్దేశిస్తూ మోదీ వ్యాఖ్యలు చేశారు.

# ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసింది

- ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారు
- ప్రభుత్వ ఉద్యోగిని 50 గంటల పాటు జైలులో వేస్తే..ఉద్యోగాన్ని కోల్పోతున్నాడు
- కానీ సీఎం, మంత్రులు.. జైలులోనే ఉంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు.
- ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ

**జయభేరి, గయా, ఆగస్టు 22 :**

అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసిందని, ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారని ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగిని 50 గంటల పాటు జైలులో వేస్తే, అప్పుడు ఆ వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నాడని, అతను డ్రైవర్ అయినా, క్లర్క్ అయినా, ప్యూన్ అయినా .. జాబ్ పోతోందన్నారు. కానీ సీఎం, మంత్రులు.. జైలులోనే ఉంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో కొందరు జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేసేవారని, జైలు నుంచే ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చేవారన్నారు. ఒకవేళ ప్రజానేతకు

...మిగతాది 2 లో


# ఆరోగ్య సేవలు బంద్

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 22:**

పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలిచే ఆరోగ్యశ్రీ సేవలు త్వరలోనే నిలిచిపోనున్నాయి. ఈ నెలాఖరున అనగా ఆగష్టు 31 అర్ధరాత్రి నుండి ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్రశ్రీ సేవలు నిలిపివేయబోతున్నారని సమాచారం. దీనికి కారణం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడమే. జనవరిలో బకాయిల చెల్లింపు గురించి ప్రభుత్వం హామీ ఇచ్చినా.. అది మాత్రం అమల్లోకి రాలేదు. దీని వల్ల ఆస్పత్రులపై ఆర్థికభారం పడుతుందని.. అందుకే సమస్య పరిష్కారం కోసం ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయబోతున్నట్లు ప్రకటించారు. సమాజంలో అతి ఖరీదైంది ఏంటంటే నాణ్యమైన వైద్యం పొందడం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, వసత కొరత కారణంగా చాలా మంది ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లడానికే మొగ్గు చూపుతారు. అక్కడకు వెళ్లామంటే ఆస్తులు అమ్ముకుని అప్పుల పాలు కావాల్సిన పరిస్థితి. ఈ సమస్యను పరిష్కరించడం కోసం ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీని ద్వారా పేదలు, మధ్య తరగతి ప్రజలకు

...మిగతాది 2 లో

# అమెరికా రౌడీలా ప్రవర్తిస్తోంది



**జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 22 :**

భారత ఉత్పత్తులపై అమెరికా భారీగా సుంకాలు విధించడాన్ని చైనా బహిరంగంగా విమర్శించడంపై విదేశీ వ్యవహారాల నిపుణుడు, ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) మాజీ అధికారి సుధీంద్ర కులకర్ణి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా వంటి దేశాల దూకుడుకు వ్యతిరేకంగా భారత్, చైనా ఏకమైతే ప్రపంచ క్రమాన్ని మార్చి, సరికొత్త దిశను నిర్దేశించగలవని ఆయన అభిప్రాయపడ్డారు.భారత వస్తువులపై వాషింగ్టన్ 50 శాతం టారిఫ్‌లు విధించడాన్ని చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఖండించడం సరైన చర్య అని కులకర్ణి అన్నారు. "ఒక రౌడీలా ప్రవర్తిస్తున్నప్పుడు మౌనంగా ఉండకూడదని రాయబారి స్పష్టంగా చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ తనను తాను ప్రపంచ పోలీస్‌గా భావిస్తూ అందరినీ బెదిరిస్తున్నారు. ఆ అధికారం ఆయనకు ఎవరూ

...మిగతాది 2 లో



# రూ.5,000 కోట్లు కేటాయించండి

- ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రిని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**జయభేరి, అమరావతి, ఆగస్ట్ 22 :**

ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం (SASCISpecial Assistance to States for Capital Investment ) పథకం కింద రూ. 2,010 కోట్లు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా

...మిగతాది 2 లో

# గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతాం

**జయభేరి, వరంగల్, ఆగస్టు 22 :**



హన్మకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ పెండింగ్‌లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టుపై కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఆ ప్రాంత ప్రజలకు గుండెకాయలాంటి ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. అంతకు ముందు పలు పనులకు శంకుస్థాపనలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రెండో విడత పనుల జాతర కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షకుపైగా పనులు ప్రారంభించబోతున్నట్టు మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అందులో భాగంగా హనుమకొండ

...మిగతాది 2 లో

# యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజా ప్రభుత్వం భరోసా...

- పరిహారంతో పాటు భూములు కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగాలు కల్పిస్తున్నాం

**జయభేరి, హైదరాబాద్ :**



నేడు ప్రజాభవన్‌లో 500 మందికి ఉద్యోగ నియామక పత్రాలను సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి అందించడం జరిగింది. CSR ద్వారా విద్య, వైద్యం, ప్రతి మండలానికి అంబులెన్స్ సేవ, సీసీ రోడ్లు, ఫ్లైఓవర్లు, ఈ ప్రాంత ప్రజల కోసం మౌలిక వసతులు కల్పిస్తున్నాం. జనవరి 15 నాటికి యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేస్తాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే అత్యున్నత, అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తికి తెలంగాణను కేంద్రంగా మార్చుతున్నాము.

2 లో

## బిల్లులపై గవర్నర్ లు నిర్ణయాలు తీసుకోనకపోతే.. మేం చేతులు ముడుచుకోవాలా?

మొదటిపేజీ తరువాయి

## ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు..

అటువంటి వ్యక్తిత్వం ఉంటే, అప్పుడు మనం అవినీతిని ఎలా ఎదుర్కుంటామని ప్రధాని ప్రశ్నించారు. అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసిందన్నారు. ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారని మోదీ అన్నారు. ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సీఎం అయినా.. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సి వస్తుందన్నారు.ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద కట్టిన ఇండ్లకు ఇవాళ గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గయాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. గ్రామీణ పథకం కింద 12 వేల మంది లబ్ధిదారులు, అర్బన్ పథకం కింద 4వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. బీహార్‌ను కీర్తించారు. చాణక్యుడు, చంద్రగుప్తుడు.. ఏలిన ప్రదేశం ఇది అన్నారు. అన్ని సమయాల్లోనూ దేశానికి వెన్నుముకగా బీహార్ నిలిచిందన్నారు. ఇక్కడ తీసుకున్న దీక్షలు ఈ దేశాన్ని బలోపేతం చేశాయన్నారు. వృధా కాలేదన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడి జరిగిన సమయంలో ఉగ్రవాదులను అణిచివేస్తామని ఇక్కడ నుంచే పేర్కొన్నట్లు చెప్పారు. ఆ శపథం తీరిందని, ప్రపంచం కూడా ప్రత్యక్షంగా చూసిందన్నారు.ఆర్జేడీ పాలన సమయంలో గయాజీ లాంటి పట్టణాలు చీకట్లోకి వెళ్లినట్లు మోదీ ఆరోపించారు. ఎన్నో తరాల ఇక్కడ నుంచి వలస వెళ్లినట్లు చెప్పారు. బీహారీ ప్రజలను ఆర్జేడీ కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలు, బాధలు, గౌరవమర్యాదల గురించి విపక్షాలు ఆలోచించడం లేదన్నారు. బీహారీ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్డీఏ సర్కారు తీవ్రంగా ప్రయత్నిస్తోందని, స్థానిక యువత ఇక్కడే తమ పేరెంట్స్‌తో ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల పార్లమెంట్‌లో ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

## ఆరోగ్య సేవలు బంద్

ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఇక కాంగ్రెస్ సర్కార్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచిన సంగతి తెలిసిందే. మరి పేదవారి పాలిట సంజీవనిలా ఉపయోగపడే ఆరోగ్యశ్రీ సేవలు త్వరలోనే నిలిచిపోనున్నాయని సమాచారం. ఆ వివరాలు..పేదలకు ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్యం అందించే ఆరోగ్యశ్రీ సేవలు బంద్ కానున్నాయి. ఈ నెల అనగా ఆగస్టు 31 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోనున్నాయి. ఇందుకు కారణం ఆరోగ్య శ్రీ బకాయిలు పేరుకుపోవడం. ప్రభుత్వం సకాలంలో ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడతో.. తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్(టీఏఎన్‌హెచ్ఏ) ఈ నిర్ణయం తీసుకుంది. బకాయిల పెండింగ్ అంశం గురించి గతంలోనే హెచ్చరికలు జారీ చేసినా.. ప్రభుత్వం వాటిని సీరియస్‌గా పట్టించుకోలేదు. దీంతో ఆగస్టు 31 నుంచి ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని నిర్ణయం తీసుకున్నారు..రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిచిపోనున్నాయి. ఆరోగ్యశ్రీతో పాటు జర్నలిస్టులు, ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌స్‌కు కూడా ఈ నిలిపివేత వర్తించనుందని తెలుస్తోంది. గతంలోనే అనగా ఈ ఏడాది జనవరిలోనే ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఆ సమయంలో రూ.1,300 1,400 కోట్ల బకాయిలను విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ, ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదు. అందుకే ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు టీఏఎన్‌హెచ్ఏ తెలిపింది. ఈమేరకు ఆరోగ్యశ్రీ సీఈవోకు టీఏఎన్‌హెచ్ఏ లేఖ రాసింది.ప్రభుత్వం పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడంతో.. చిన్న ఆసుపత్రులు మూతపడే పరిస్థితికి వచ్చాయని టీఏఎన్‌హెచ్ఏ అధ్యక్షుడు వడ్డిరాజు రాకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

## అమెరికా రౌడీలా ప్రవర్తిస్తోంది

ఇవ్వలేదు" అని కులకర్ణి శుక్రవారం ఒక వార్తా సంస్థతో తెలిపారు.భారత్, చైనా పొరుగు దేశాలని, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన రెండు ప్రాచీన నాగరికతలని ఆయన గుర్తుచేశారు. "ఈ రెండు దేశాలు ఏకమైతే ప్రపంచ రూపురేఖలను మార్చేయొచ్చు. ప్రపంచ వ్యవస్థను మరింత ప్రజాస్వామ్యబద్ధంగా, సమానత్వంతో తీర్చిదిద్దవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. ఈ నెలాఖరులో ప్రధాని నరేంద్ర మోదీ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు కోసం చైనా వెళ్లనున్న నేపథ్యంలో కులకర్ణి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి."చైనాను నమ్మవచ్చా?" అనే ప్రశ్నకు కులకర్ణి బదులిస్తూ, నమ్మకాన్ని సంపూర్ణంగా చూడలేమన్నారు. "మనం అమెరికాను విశ్వసించాం, ప్రధాని మోదీ అమెరికా గడ్డపైనే ట్రంప్ కోసం ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు అదే ట్రంప్ మన పట్ల అత్యంత స్నేహరహితంగా ప్రవర్తిస్తున్నారు. కాలం మారుతుంది. స్నేహితులను మార్చుకోవచ్చు కానీ, పొరుగువారిని మార్చుకోలేం అని మాజీ ప్రధాని వాజ్‌పేయి చెప్పిన మాటలను గుర్తుంచుకోవాలి" అని ఆయన వ్యాఖ్యానించారు.పాకిస్థాన్‌తో చైనా సంబంధాల గురించి మాట్లాడుతూ, "అమెరికా కూడా పాకిస్థాన్‌కు దగ్గరగా లేదా?" అని ప్రశ్నించారు. భారత్, చైనా, పాకిస్థాన్ తమ మధ్య ఉన్న విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకుని, ఈ ప్రాంతంలో శాంతి, శ్రేయస్సు కోసం పాటుపడాలని, 'కొత్త దక్షిణాసియా'కు ఆయన పిలుపునిచ్చారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతాం

జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పనులు ప్రారంభించారు. ఇప్పటికే పూర్తి అయిన భవనాలు ప్రారంభించారు.ముందుగా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వీర్లగడ్డ తండాలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్లకు, గ్రామ ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు..అక్కడే ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన పొన్నం ప్రభాకర్..."తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క "పనుల జాతర" అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 46 పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశాం. గ్రామ పంచాయతీలు, అంగన్వాడీలు, రోడ్లు గ్రామీణ ప్రాంతాల సమస్యలు పరిష్కరిస్తున్నాం" అని అన్నారు. ఈ సందర్భంగా గౌరవెల్లి ప్రాజెక్టు అంశంపై స్పందించారు. ఈ ప్రాంత ప్రజలకు గుండెకాయ లాంటిదని అభిప్రాయపడ్డారు. "ప్రాజెక్ట్ భూసేకరణ జరుగుతుంది. కాలువల నిర్మాణాల పనులు ప్రారంభం అవుతాయి. కాలువలు తవ్వితే వ్యవసాయానికి నీళ్లు అందించడమే కాకుండా రైతుల ఆదాయం పెరుగుతుంది. త్వరలో ప్రాజెక్ట్ పూర్తవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి,ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన వెంట ఉండి నడిపిస్తున్నారు." అని అన్నారు. హనుమకొండ జిల్లాలో భూసేకరణ కోసం 25 కోట్లు కేటాయించామని తెలిపారు మంత్రి. కరీంనగర్, సిద్దిపేట జిల్లాకి కూడా డబ్బులు కేటాయిస్తామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం తన బాధ్యతని చెప్పుకొచ్చారు. ఎన్జీటీ వేసిన కేసుకి సంబంధించి 10 కోట్లు రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని... భూసేకరణపై రెవెన్యూ వ్యవస్థ పని చేస్తుందన్నారు."గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హనుమకొండ రైతాంగానికి నీళ్ళు అందిస్తామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేవాదుల ద్వారా భీమదేవరపల్లి,ఎల్కతుర్తి మండలాలకు, చిగురు మామిడి,సైదాపూర్ మండలాలకు వరద కాలువ ద్వారా నీళ్ళు అందిస్తున్నామన్నార. మంత్రి పొన్నం ఎరువుల కొరతపై మాట్లాడారు. "విత్తనాల ,విద్యుత్ బాధ్యత మాది.. ఎరువులు కేంద్రం చేతిలో ఉంటుంది. ఎరువులు ఇప్పించాల్సిన బీజేపీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుంది. రైతులను రెచ్చగొట్టే విధంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది. ఎరువులు ఇవ్వండి లేదా తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలి" అని పొన్నం డిమాండ్ చేశారు.

## రూ.5,000 కోట్లు కేటాయించండి

రూ. 5,000 కోట్లు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ (SNA Sparsh) ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి...ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లో తేవాలని ముఖ్యమంత్రి కోరారు.

# పల్లెలు.. పోరుబాట పట్టాయి...

**పట్నం.. మత్తు నిద్దరపోయింది... కలిసి వస్తే పోరుబాటలో పోరాట వీరునిగా నిలుస్తావు.. మార్వాడి గుంపులో చేరితే అదే గుంపులో చస్తావు.... ఎలా చేస్తావో అది నీ ఇష్టం.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓయూ జేఏసీ మార్వాడి గో బ్యాక్ అనే నినాదంపై ఒకరోజు బంధు పిలుపునివ్వగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో స్వతంత్రంగా తెలంగాణ వర్తక వ్యాపార సంఘాలు బందును నిర్వహించాయి.. కానీ భాగ్యనగరంలో ఎక్కడ కూడా బందు ప్రభావాలు కనపడలేదు. పైగా గుజరాతి మార్వాడి గో బ్యాక్ కల్చర్ గో బ్యాక్ అనే నినాదం ఎత్తుకున్న తెలంగాణ శ్యామ్ క్రాంతి అధ్యక్షుడు పృథ్విరాజ్ యాదవ్ ఇరువురిని పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం చట్టానికి వ్యతిరేకంగా ఉందని పలు రాజకీయ నాయకులు ప్రజాసంఘాల నేతలు మండిపడ్డారు...**




**జయభేరి, హైదరాబాద్ :**

సికింద్రాబాద్లో జరిగిన అల్లర్లలో వ్యూహాత్మకంగా బాధితుడు నా వల్ల గో బ్యాక్ నినాదం వచ్చింది దయచేసి మన్నించండి అంటూ మాట మార్చడం మార్వాడీల నోట్ల కట్టలు ఎలా పనిచేసాయో పూర్తిగా మనకు అర్థమవుతుంది. ఇక ఏకంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు గో బ్యాక్ మార్వాడి అన్న వాళ్లని అర్బన్ నక్సలైట్లుగా చిత్రీకరించారు. పైగా కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ రోహింగ్యాలను ముందు పంపించేయండి వన్ నేషన్ వన్ ఎలక్షన్ మన భారతదేశం ఎవరైనా ఎక్కడైనా ఉండొచ్చు అంటూ మార్వాడీలను తన సంకలో పెట్టుకొని మద్దతును తెలిపారు... ఏకంగా రాజాసింగ్ మార్వాడీలను వారిపై పాడిన పాటలను ఏకంగా రాష్ట్ర డిజిపికి పంపించి వాళ్ళని చంపేస్తామంటూ బెదిరింపులు కూడా చేసినట్టు సమాచారం...

**ఇదంతా చూస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో అసలు ఏం జరుగుతోంది..?**

**తెలంగాణ రాష్ట్రం ఎన్నో పోరాటాలు ఆత్మ బలిదానాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంది తెలంగాణ రాష్ట్ర ప్రజలు.. తెలంగాణ రాష్ట్ర పోరాటంలో మార్వాడీలు గుజరాతీలు రాజస్థానీ వాళ్లు ఎవరైనా ముందు వరుసలో నిలబడ్డారా? వన్ నేషన్ వన్భారత్ భారతదేశం రాజ్యాంగం హక్కు అని చెప్పే ఈ పెద్ద మనుషులు మార్వాడి వ్యవస్థల నుంచి నోట్ల కట్టెలు పుచ్చుకున్న వారు కాదా? అందుకనే మార్వాడీలకు సపోర్ట్ గా పలుకుతున్నారా?**

తెలంగాణలో వందల ఏళ్ల నుంచి బానిస బతుకులు వెల్లదీస్తున్న ఎన్ని కష్టాలపాలు చేసినా ఎంత హింసించిన నైజాముని భరించి నీ గోరి కడతం కొడుకు నైజాము సరకరోడా అంటూ పాట ప్రజల నర నరాల్లో నుంచి నెత్తురు మరిగి ఉద్యమం చేసి నైజాముని తరిమి కొట్టింది తెలంగాణ ప్రజలు కాదా? ఆ ఉద్యమ భావజాలం ఎక్కడ పోయింది? పని లేని యువత తెలిసి తెలియక చదివి చదువుకోక జైశ్రీరామ్ వందేమాతరం అంటూ రెచ్చగొట్టే మతతత్వ పార్టీల వలలో చిక్కుకున్న యువత ఇవ్వాలా గో మార్వాడి గో మార్వాడి కల్చర్ అని అంటే హిందూ ధర్మానికి హిందుత్వానికి ఎక్కడ ఆటంకం కలుగుతుందో కనీసం అవగాహన చేసుకోలేని అజ్ఞానులుగా మారిపోయి తెలంగాణ తల్లి రొమ్ము పాలు తాగిన ఆ రొమ్మునే గుద్ది రాక్షసానందాన్ని పొందుతున్నారు... గో బ్యాక్ మార్వాడి గో బ్యాక్ మార్వాడి కల్చర్ అంటే.. రోహింగ్యాలను ముందు వెళ్లగొట్టండి అని పలికే దుర్మార్గులకు కనీసం అవగాహన లేకపోవడం ఎందుకు నిదర్శనంగా కనిపిస్తోంది... హైదరాబాదులో 20 నుంచి 60 వేల వరకు బంగ్లాదేశ్ రోహింగ్యాలు ఉన్నారు అని లెక్కలు చెబుతున్న సదరు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంతసేపు అన్న ఇయాల ఏం వారం రేపు ఏం వారం అంటూ యువతను మత్తుమందులోకి దించి మతం పేరా వారిని ఆలోచన చేసుకొని విధంగా వాళ్లను ఓవైపు మళ్ళిస్తున్న బండి సంజయ్ అసలు తెలంగాణ వాడ అన్న సందేహం కలుగుతుంది. తెలంగాణ వాడే అయితే మార్వాడీల సొమ్మును అప్పనంగా మెక్కుతున్న వాడే కాకపోతే ఎందుకు తెలంగాణ స్వతంత్ర రాజ్యాంగ ఉన్న ఈ నేలపై మార్వాడీల పెత్తనం మార్వాడీల అహంకారం మార్వాడీల దురుసు ప్రవర్తనను ఎందుకు వ్యతిరేకించడం లేదు... గో మార్వాడి అంటే సనాతన ధర్మానికి వచ్చిన నష్టం ఏంటి? ఇప్పటికీ ఎడతెగని ప్రశ్న? బతుకమ్మ పండుగను కనీసం చరిత్ర తెలియని మూర్ఖులు కదా మార్వాడీలు! బోనాల పండుగ గురించి కనీసం అవగాహన ఉందా గుజరాతి వాళ్ళకి? మన రాష్ట్రంలో ఎక్కడైనా బతుకు భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడు అన్ని రాష్ట్రాలలో ఎక్కడైనా వ్యాపారం చేసుకోవచ్చు బ్రతకవచ్చు. కానీ రాష్ట్ర సంపాదన కొల్లగొడుతూ నకిలీ గలీజ్ దందా చేస్తూ తెలంగాణ ప్రజలను గప్పిప్పుల పేరుతో ఆరోగ్యాలను పాడుచేస్తూ గుట్కా పాన్ మసాలా తంబాకు పోవ్వాకు జరదా ఇలాంటి ఎన్నో, మత్తు పదార్థాలను తెలంగాణ యువతకు అడ్డ కట్టింది ఎవడు? ఇవన్నీ తెలియని యువత సోషల్ మీడియాలో బూతు రాతలకు దిగుతున్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో మార్వాడీలకు వత్తాసు పలికే సదరు శాటిలైట్ ఛానళ్లు అమ్ముడుపోయిన వివిధ సంఘాలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నార? జాతిని తిడుతున్న కులాన్ని తిడుతున్న సిగ్గు లేకుండా వారు అందించే నోట్ల కట్టలకు ఆశపడ్డ తెలంగాణ జనం కచ్చితంగా తెలంగాణ తల్లి కోపానికి గురికాక తప్పదు..

**ఒకరోజు బందు పిలుపునిచ్చిన ఉస్మానియా జేఏసీ విద్యార్థులు తెలంగాణ పల్లెల్లో పోరుబాటను పట్టించారు. కానీ హైదరాబాద్ మత్తుగా 11 గంటలకు కాదు మధ్యాహ్నం మూడు గంటల వరకు అయినా ఆ మత్తు దిగలేదు బంధు ప్రభావం ఇక్కడ పడలేదు... అంటే భాగ్యనగరంలో నివసిస్తుందంట కల్తీ గాళ్లే అన్న అనుమానం కలుగుతుంది. ఎందుకంటే తెలంగాణలోని పల్లెలు అహంకారాన్ని దురుసు స్వభావాన్ని తట్టుకోలేవు వర్తక వ్యాపార సంఘాలన్నీ వివిధ జిల్లాల్లోని ప్రజలు వ్యాపారులు వైశ్యులు స్వర్ణకారు వృత్తిదారులు చేనేత వ్యాపారులు ఇలా ఎంతోమంది స్వచ్ఛందంగా బందును విజయవంతం చేశారు.**



**కడారి శ్రీనివాస్**
**సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),**
**తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు**

కనీసం ఆలోచించే ఇంగిత జ్ఞానం కూడా హైదరాబాద్ భాగ్యనగర ప్రజలకు లేకపోయిందంటే అవమానం కలుగుతుంది. మార్వాడి వ్యవస్థ విసిరిన చిల్లర రాళ్లకు ఆశపడిన కొన్ని ప్రైవేటు ఛానల్ కూడా హిందూ మతాన్ని ప్రధానంగా చూపిస్తున్నాయి తప్ప ఒక ఎస్సి బిడ్డని దళితుడు అని తిడుతూ లా కొడకాలం.... కొడకా, పాలమ్ముకునే నా కొడకా అని తిట్టిన మీరంతా తాగుబోతు గాళ్ళు రా అని కాండ్రించి ఉమ్మిన, తుడుచుకొని వాళ్ళ కాళ్లు మొక్కుతున్నారే తప్ప అరేయ్ నువ్వు అయ్యో నీవ అమ్మునివా తెలంగాణలోకి పాలోనివా అని అడిగే దమ్ము మార్వాడీలను వత్తాసు పలుకుతున్న యువతకు లేక పోతుంది.... యువత మేలుకో ఈ దేశం మేలుకో అన్న స్వామి వివేకానంద సూక్తిని మరిచి ఇలా వలస వచ్చిన వారే పెత్తనం చెలాయిస్తుంటే ఈ యువత ఆలోచన విధానం ఎప్పుడు మారుతుంది.... ఆనాడు ఆంధ్ర వాడు మీకు వ్యవసాయం చేయనీకి రాదు అని అంటే వారిని తరిమి కొట్టిన ఈ తెలంగాణ నేల ఇవ్వాలా మార్వాడి వాడొచ్చి మీకు వ్యాపారం చేయనీకి రాదు మీరు తాగి పంతారు అన్న వాడికి దాసోహం పలుకుతున్న సదరు ఈ తెలంగాణ యువత ఒక్కసారి సిగ్గు తెచ్చుకొని ఆలోచించు... తెలంగాణ అంటే ఎందరో ఆత్మ బలిదానాలు చేసుకొని ఈ రాష్ట్రాన్ని సాధించడానికి ఎన్నో త్యాగాలు చేసి శివాల పునాదుల మీద పునర్నిర్మాణం జరిగింది తెలంగాణ రాష్ట్రం... ఈ మార్వాడి గుజరాతి రాజస్థానీ వీళ్ళ తెలంగాణను సాదేది తెలంగాణకు బువ్వ పెట్టేది తెలంగాణ ఆర్థిక వనరులను సమకూర్చేది? వీళ్ళ అసలైన వ్యాపారులు? గుజరాతి మార్వాడి వ్యాపారులు చేసేది వ్యాపారం కాదు తెలంగాణ రాష్ట్రం మీద యుద్ధం! ఇది ఎప్పుడు ఈ తెలంగాణ ప్రజలకు అర్థం అవుతుందో ఎలా ఉద్యమిస్తారో కాలమే నిర్ణయిస్తుంది! కానీ పల్లెలన్నీ బగ్గుమంటున్నాయి మార్వాడి గో బ్యాక్ అనే నినాదాన్ని రోజురోజుకు ఉద్యమం ఉదృతం అవుతుంది... వస్తే కలిసి నడుస్తారు లేకపోతే గుంపులో చస్తారు అది మీ ఇష్టం..

# బిల్లులపై గవర్నర్ లు నిర్ణయాలు తీసుకోనకపోతే..
# మేం చేతులు ముడుచుకోవాలా?



■ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

**జయభేరి, న్యూఢిల్లీ, ఆగస్టు 22 :**

రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు విధులను నిర్వర్తించడానికి నిరాకరిస్తే, లేదా అసెంబ్లీ లు ఆమోదించిన బిల్లులపై గవర్నర్ లు నిర్ణయా లు తీసుకోనకపోతే రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన న్యాయస్థానాల చేతులు కట్టివేయవచ్చా అ ని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిం ది. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన సొలిసిట ర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలను వినిపిస్తూ, కొంతమంది గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకోని పక్షంలోరాష్ట్రాలు న్యాయపరమైన పరిష్కారానికి బదులు, రాజకీయ పరిష్కారాన్ని అన్వేషించాల్సి ఉంటుందని సూచించారు. ఆ వాదన ఆలకించిన తర్వాత చీఫ్ జస్టిస్ గవాయ్ ఆధ్వర్యంలోని రాజ్యాంగ ధ ర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగ ధ ర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, పిఎస్ నరహింహ, ఎఎస్ చందూర్కర్ ఉ న్నారు.

అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను, గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించేందుకు కాలపరిమితి విధించవచ్చా అన్న ప్రశ్నపై రాష్ట్రపతి సందించిన 14 ప్రశ్నలను ఈ ఐదుగురు జడ్జీలతో కూడిన ధ ర్మాసనం విచారిస్తున్నది. ఏదైనా తప్పు జరిగితే, దానికి ఓ పరిష్కారం కనుగొనాలికదా అన్నిధర్మాసనం పేర్కొంది. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ఎలాంటి కారణంలేకుండా తమ విధులను నిర్వర్తించక పోతే, రాజ్యంగం నిర్దేశించిన న్యాయస్థానం చేతులు కట్టివేస్తారా అని సిజెఐ గవాయ్ తుషార్ మెహతాను ప్రశ్నించారు. అన్ని సమస్యలకూ కోర్టు గుమ్మం ఎక్కడం పరిష్కారం కాదని, అన్ని సమస్యలనూ కోర్టులు పరిష్కరించలేవని మెహతా అన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టంచేశారు. గవర్నర్ తగిన సమయంలో చర్య తీసుకోని పక్షంలో, బాధిత రాష్ట్రం ఆ అంశంపై కోర్టును ఆశ్రయిస్తే, అటువంచి నిష్క్రియాత్మకతపై న్యాయస్థానం సమీక్షించకుండా నిషేధించడం ఎంతవరకూ సబబు, మీ పరిష్కారం ఏమిటో చెప్పండి అని జస్టిస్ సూర్య కాంత్ మెహతాను నిలదీశారు. సొలిసిటర్ జనరల్ మాట్లాడుతూ, కొంత పట్టు విడుపులు ఉండాలన్నారు. గవర్నర్ బిల్లును ఆమోదించని పక్షంలో వెంటనే ముఖ్యమంత్రులు కోర్టులను ఆశ్రయించడం పరిష్కారం కాదు. గవర్నర్ ను కలిసి చర్చించవచ్చు. ప్రధాని, రాష్ట్రపతిని కలిసిన సందర్భాలు ఉన్నాయి.

చర్చల ద్వారా చాలా సమస్యలు పరిష్కారం కావచ్చు. ప్రతిష్టంభన తొలగించేందుకు టెలిఫోన్ సంభాషణలు జరిగాయని ఆయన వివరించారు. దశాబ్దాలుగా ఏ వివాదాలు తలెత్తినా పరిష్కారానికి చర్చల పద్ధతినే అవలంభిస్తున్నారని ఆయన గుర్తుచేశారు.ప్రతినిధులు వెళ్లి గవర్నర్ , రాష్ట్రపతిని కలుస్తారు. కొన్ని సార్లు మధ్యేమార్గాన్ని కనుగొన బడుతుంది అన్నారాయన. రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్ కు మధ్య ప్రతిష్టంభన తొలగించేందుకు కొంత రాజనీతిజ్ఞత, రాజకీయ పరిపక్వత ప్రదర్శిస్తే సరిపోతుందని మెహతా వివరించారు.

గవర్నర్, రాష్ట్రపతి బిల్లులపై చర్య తీసుకోవడానికి రాజ్యాంగంలో ఎక్కడా కాలపరిమితి నిర్ణయించలేదని ఆయన గుర్తు చేశారు. ఏదైనా తప్పు జరిగితే దానికి పరిష్కారం కనిపెట్టాలని, ప్రధాన న్యాయమూర్తి గవాయ్ అన్నారు. అత్యున్నత న్యాయస్థానం రాజ్యాంగ సంరక్షకుడు అని, అది రాజ్యాంగానికి సరైన అర్థం ఇస్తుందని, దానిని అర్థం చేసుకోవాలని అన్నారు. అదే సమయంలో తుషార్ మెహతా న్యాయబద్ధత వేరే విషయం అనీ, రాజ్యాంగంలో ఏదైనా జోడించడం వేరే విషయం అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు రాష్ట్రపతిని కొంత కాలపరిమితిలోపు అలా చేయాలని నిర్దేశిస్తోందని, ఆ ఆదేశాలను తాను గౌరవించినా, అది కోర్టుకు అధికారపరిధిని ఇవ్వబోదని సొలిసిటర్ జనరల్ అన్నారు. కేసు విచారణ కొనసాగుతోంది.

# జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ కు ఘన నివాళులు

■ నేటితరం జర్నలిస్టులకు దిక్సూచి: ఉప్పల శ్రీనివాస్ గుప్తా..

**జయభేరి, ఎల్బీనగర్, ఆగస్టు 22 :**



తొలి తరం జర్నలిస్టు షోయబుల్లా ఖాన్ కు రాచకొండ ప్రెస్ క్లబ్, ఎల్బీనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రింగ్ రోడ్లో జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రదేశ్ కాంగ్రెస్ నాయకుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు షోయబుల్లాఖాన్ను దిక్సూచిగా చేసుకోవాలని, ఆయన ఆశయాలకి అనుగుణంగా పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రెస్ క్లబ్స్ అధ్యక్షుడు అశోక్ గౌడ్ పొట్లపల్లిని, ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ ను అభినందించారు. అశోక్ గౌడ్ పొట్లపల్లి మాట్లాడుతూ తొలితరం జర్నలిస్టుగా పేరొందిన షోయబుల్లాఖాన్ మహబూబాబాద్ నుండి హైదరాబాద్ పట్టణానికి వచ్చి సమసమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకున్నారని మొదట షోయబ్ 'తేజ్ 'ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా నిరంకుశ నిజాం ప్రభుత్వం, అతని తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచకాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించారని,ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం లో చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు.తేజ్ పత్రిక తర్వాత మందుముల నర్సింగరావు ఆధ్వర్యంలో వెలువడుతున్న 'రయ్యత్' అనే ఉర్దూ దినపత్రికలో చేరి పాలకవర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడని,కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను కూడా మూసివేయించింది.

తన భార్య, తల్లి ఆభరణాలు అమ్మి 'ఇమ్రోజ్' అనే ఉర్దూ పత్రికను ప్రారంభించారని 'ఇమ్రోజ్' అంటే 'నేడు' అని అర్థం. 'ఇమ్రోజ్' దినపత్రిక తొలి సంచిక 1947 నవంబరు 1 వ తేదీన వెలువడి, నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు.

విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని ఆయన సంపాదకీయాలలో పేర్కొన్నాడు. 'పగటి ప్రభుత్వం రాత్రి ప్రభుత్వం' పేరుతో 1948 జనవరి 29 న ఒక వ్యాసంలో ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థపై ఎందుకు నిషేధం విధించదు ? అంటూ తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించాడు.

తాబేదారులైన ఖాసీం రజ్వి సేనలు ఆయనను ఆగస్టు 22 1948న అంతమొందించారని అన్నారు.. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పర్వతాలు నంబి, రామకృష్ణ గౌడ్ మాదగోని, లక్ష్మీనారాయణ గౌడ్ బోయపల్లి, బట్టు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని షోయబ్ అమర్ రహే నినాదాలతో ఘన నివాళులర్పించారు.



## రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన పాఠశాల

**జయభేరి, గజ్వేల్, ఆగస్ట్ 22 :**

సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, తునికి ఖల్సా ప్రాథమిక పాఠశాల 2024 25 సంవత్సరానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందినందుకు విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్ రాథోడ్ అభినందించారు. ఈ గుర్తింపు వచ్చిన సందర్భంగా HM మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్ర విద్యాశాఖ (SCERT ) ప్రచురించే ట్రైల్ బ్లేజర్స్ (TRAIL BLAZERS) అనే పుస్తకంలో "ప్రొఫెషనల్ జర్నీ"అనే టైటిల్ తో 245,246,247,248, 249,250 పేజీలలో మా పాఠశాలకు చోటు దక్కడం మా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు సహకరించినందుకు అభినందనలు తెలిపారు.రాష్ట్రంలో అన్ని పాఠశాలల పనితీరును పరిశీలించి విద్యార్థులు అత్యుత్తమ ప్రగతి, ప్రతిభ ఉపాధ్యాయుల పనితీరు మరియు కమ్యూనిటీ ప్రోత్సాహాన్ని పరిశీలించి ఉపాధ్యాయులను మానసికంగా ప్రోత్సహించేతందుకు రాష్ట్రస్థాయిలో 51 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికలో పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి వంగ మంజులారెడ్డి పాఠశాలలో బోధన, బోధనేతర కార్యక్రమాలు, విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రోత్సహించిన తీరు మరియు ఆమె జిల్లా స్థాయిలో జిల్లా రిసోర్స్ పర్సన్ గా సిద్దిపేట జిల్లాకు సేవలందిస్తున్న విషయాలను ఈ పుస్తకంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మంజులా రెడ్డిని సత్కరించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పులి రాజు, విమల, రుక్మిణి శ్రీనివాస్, జరీనా, ఫరాహ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విత్తన గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

■ మండల కోఆర్డినేటర్ మహదేవుని శ్రీనివాస్ గౌడ్

■ వైస్ ఛాన్స్ లర్ దండ రాజిరెడ్డికి విత్తన గణపతిని అందజేస్తున్న శ్రీనివాస్ గౌడ్, జాంగిర్



**జయభేరి, ములుగు, ఆగస్టు 22 :**

విత్తన గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామని హరితసేన మండల కోఆర్డినేటర్ మహదేవుని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని శుక్రవారం హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ దండ రాజిరెడ్డి, తాసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో స్వర్ణకుమారి, మెడికల్ ఆఫీసర్ దీప్తి, ఎస్ఐ విజయ్ కుమార్ లకు హరితేసిన మండల కోఆర్డినేటర్ మహదేవుని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో విత్తన గణపతిని అందించడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణలో భాగంగా సిద్దిపేట జిల్లా హరితసేన కోఆర్డినేటర్ చెప్పాలా రాజేశ్వరరావు నేతృత్వంలో విత్తన గణపతి లను అధికారులకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయనతోపాటు గ్రామ కోఆర్డినేటర్ మహమ్మద్ జాంగిర్ పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ మున్సిపాలిటీ ఐదో వార్డులో.. అసలేం జరిగింది...

■ కొన్ని సంవత్సరాలుగా రోడ్డు మరమ్మతుకు నోచుకోలేకపోయింది

■ ఉన్నతాధికారులకు కమిషనర్ కు చెప్పిన ఫలితం లేకపోయింది

■ సారు ఈ రోడ్డును బాగు చేయండి అంటూ స్థానికుల ఆవేదనను పట్టించుకునేది ఎవరు..?

**జయభేరి, దమ్మాయిగూడ :**



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న పథకాలు అమలవుతున్న దమ్మాయిగూడం మునిసిపాలిటీ పరిధిలో ఐదో వార్డులో మాత్రం దశ మారడం లేదు... బంగారు తెలంగాణ సాధించుకుంటున్నం అని సంకలు గుద్దుకుంటున్న నేతలు ఒకసారి ఇక్కడ దృష్టి సారించాలి. ఇక వివరాల్లోకెళితే దమ్మైగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో గల రోడ్డు సమస్య గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తూ రాకపోక సమయంలో యాక్సిడెంట్లు జరిగి ఎంతోమంది డబ్బులు పోగొట్టుకునే ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ఇక్కడ పేరుకుపోయిన నీరు వలన అనేక అంటూ వ్యాధులు వ్యాపిస్తున్న కమిషనర్ కు చెప్పిన ఉన్నతాధికారులకు చెప్పిన ఫలితం లేకుండా పోతుంది అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు పొడుగునా 50 కుటుంబాల నివసిస్తూ ఉంటాయి. అందులోని చిన్న పిల్లలకు డెంగ్యూ జ్వరాలతో నిత్యం ఆసుపత్రి పాలవుతూ లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్న పాలకులు మాత్రం ఈ రోడ్డును బాగు చేయటం లేదు అంటూ స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. వాస్తవానికి దమ్మైగూడ ఐదో వార్డులో గల ఠాగూర్ బస్తి నుండి పోచమ్మ గుడికి వెళ్లే దారి మరి దారుణంగా తయారయింది. వెంటనే ఉన్నతాధికారులు మున్సిపల్ పరిధిలో ఉన్న అధికారులు ఈ రోడ్డుపై దృష్టి సారించి ప్రజా సమస్యల్ని తీర్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబా నియామకం

**జయభేరి, మేడ్చల్, ఆగష్టు 22 :**



తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ నియామకం.శుక్రవారం రోజున హైదరాబాద్ పట్టణంలోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో తెలంగాణ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం చేతుల మీదుగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్న సానాది సాయిబాబ.ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు సానాది సాయిబాబ మాట్లాడుతూ... రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొంటూ, మహాత్మ జ్యోతి రావు పూలే, అంబేద్కర్ ఆశయాల సాధనకై పోరాటం చేస్తానని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అంతవరకు పోరాడుతామని, అంతిమంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాల వారికి పొందుపరిచినటువంటి హక్కుల సాధనకై నా నిరంతర పోరాటం ఉంటుందని తెలిపారు. నన్ను నమ్మి నాకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్, రాష్ట్ర యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఇంచార్జీ వనం రమేష్, దళిత సంఘాల రాష్ట్ర నాయకులు బయ్యారం రాజన్న, తుమ్మ శ్రీనివాస్, చిప్పల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆన్లైన్ అనుమతులు

■ ఎస్ ఐ సతీష్

**జయభేరి, కేతపల్లి :**

గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన పోటల్లో కేతపల్లి మండలం వ్యాప్తంగా ఉన్న ఉత్సాహ కమిటీలు దరఖాస్తు చేసుకోవాలని కేతపల్లి మండల ఎస్సై ఉప్పుల సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్లో అనుమతి ప్రక్రియ తొందరగా పూర్తి చేసుకోవాలని ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు ఇతర జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం అయ్యేవరకు మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని మండపాల వద్ద పెట్టే సౌండ్ సిస్టం ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు నిమజ్జనం సమయంలో ఎక్కడ కూడా డీజే లు పెట్టొద్దని చెప్పారు. పండుగను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు ఏదైనా అత్యవసర పరిస్థితులలో 100 డయల్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## గణేష్ మండప నిర్వాహకులకు విజ్ఞప్తి




**జయభేరి, హయత్నగర్ :**

గణేష్ పండగ సందర్భంగా హయత్నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో ఉన్న గణేష్ మండప నిర్వాహకులకు, పోలీస్ డిపార్ట్మెంట్, ఇతర డిపార్ట్మెంట్ ల సమన్వయ సమావేశం (Coordination meeting) S. V Convention hall, Opp. పోలీస్ స్టేషన్ వద్ద నిర్వహించడం జరుగుతున్నది. కావున దయచేసి గణేష్ మండప నిర్వాహకులు అందరూ, పైన తెలిపిన సమావేశానికి నేడు తేదీ 22 నాడు ఉదయం 12:15 గంటలకు హాజరు కాగలరని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, హయత్నగర్ పోలీస్ స్టేషన్, రాచకొండ కమీషనరేట్ విజ్ఞప్తి.

## రోడ్డు పనులు అతి త్వరలో పూర్తి చేయాలి




**జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపల్ ప్రధాన రహదారి పై వేస్తున్న BT రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ పరిధిలో నూతనంగా వేస్తున్న BT రోడ్డు పనులు పరిశీలించడం జరిగింది అని సంబంధిత కాంట్రాక్టర్ కి అదేవిధంగా రోడ్డు మరమ్మతుల పనుల వలన దుమ్ము, దులితో ప్రజలకు తీవ్ర ఇబందిగా ఉందని HRDC అధికారులకు రోడ్డు పనులు అతి త్వరలో పూర్తి చేయాలనీ కోరారు, అదేవిధంగా రానున్న రోజుల్లో ఘట్కేసర్ మున్సిపాలిటీలో ప్రజలు రోడ్డు పై ప్రయాణించే ప్రయాణికులకు, పాదాచారులకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతూ.. జెర్మనీ టెక్నాలజీతో రోడ్డు పనులు జరుగుతున్నవి అని కావున ప్రజలు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఘట్కేసర్ మున్సిపల్ మాధవ రెడ్డి వంతెన పై ఉన్న విద్యుత్ స్తంభాలకు బంచ్ వైర్ వేస్తున్న పనులను పరిశీలిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నో రోజులుగా వర్షాల వలన రస్ట్ వచ్చి విద్యుత్ వైర్ లు, అదేవిధంగా లైట్స్ సరిగ్గా రాకపోవడంతో స్థానిక ప్రజల ద్వారా సమస్య తెలుసుకున్న మాజీ ఛైర్పర్సన్ కమిషనర్, AE దృష్టికి తీసుకుపోగా వారు వెంటనే స్పందించి వంతెన పైన పూర్తిగా అంధకారంగా మారడం మునిసిపల్ సిబ్బందితో కలిసి అక్కడ బంచ్ వైర్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా రస్ట్ శుభ్రం చేసి మరమ్మతులు చేయడం జరిగింది అని ఈ సందర్భంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, స్థానికులు నర్సింహా చారీ, ప్రభాకర్, లక్ష్మణ్, రమేష్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, ఘట్కేసర్**

# జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలి..
# లేదంటే ఆందోళన తప్పదు

■ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**

ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని లేదంటే ఆందోళన తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజే) రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కీసరలో జరిగిన టీయూడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకపోవడం విచారకరమన్నారు. తక్షణమే జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులను పునరుద్ధరించాలని, అన్ని ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ ల నియమ నిబంధనలను తక్షణమే విడుదల చేసి కొత్త కార్డులను జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ.. జిల్లాలో మన సంఘం బలోపేతంగా ఉందని రాష్ట్ర కమిటీ కూడా అభినందించిందని తెలిపారు. నూతన సభ్యత్వ నమోదు ప్రక్రియను మండలాలు, నియోజకవర్గాల వారీగా చేపట్టాలని సూచించారు. వర్కింగ్ జర్నలిస్టులందరినీ కూడా సభ్యులుగా చేర్చుకొని సంఘం పటిష్టతకు పాటుపడాలన్నారు. సెప్టెంబర్ 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదులను పూర్తిచేసి నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియను మొదలుపెట్టాలని సూచించారు. జర్నలిస్ట్ లు అంతా ఐక్యమత్యంగా ఉండి పోరాటం చేస్తేనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందన్నారు. జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ జిల్లా కార్యవర్గంలో తీసుకున్న నిర్ణయాలను కమిటీ సభ్యులందరూ గౌరవించి అందుకు అనుగుణంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నాయకత్వం సూచించే సూచనల మేరకు జిల్లా కమిటీ బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, రామకృష్ణ, బాల్రెడ్డి, రచ్చ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, చంద్రమౌళి, విజయ్, గోవింద్, రాజిరెడ్డి, ఆదిమూలం శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, బాలరాజు నాగేంద్ర చారి, ఏ వి శ్రీధర్ రావు, దయాకర్ రెడ్డి, రమేష్, లతోపాటు వివిధ ప్రెస్ క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.









## ఉప్పల్‌నారపల్లి కారిడార్ విషయాన్ని మంత్రి దృష్టికి

■ రోడ్లు, భవనాలు &సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, ఉప్పల్ :**

సచివాలయంలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి ఉప్పల్ లో వరంగల్ జాతీయ రహదారిపై సాగుతున్న పనులు గురించి చర్చించడం జరిగింది. ఏకకాలంలో ఎలివేటెడ్ కారిడార్, రహదారి పనులు ప్రారంభమయ్యాయి. కారిడార్, రహదారి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే కారిడార్, రహదారి పనులను చేపట్టాలని మొదట పనులు మొదలు పెట్టాలని జీహెచ్ఎంసీ చేయగా తాజాగా GHMC కాకుండా ఆర్ అండ్ బీ శాఖల అధికారులకు ఆదేశించడంతో పనులు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. ఉప్పల్‌నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను చేపట్టి ఏడేళ్లు దాటింది. సగం కూడా పనులు కాలేదు. మరోవైపు కింద రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి అధ్వానంగా మారింది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రెండు రకాల పనులను సమన్వయంతో సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆర్ అండ్ బీ ఆదేశించడంతో పనులు చకచక సాగుతున్నాయి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, BRS పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లుకు బంగారు పతకం

■ బంగారు పతకాన్ని, నగదు పురస్కారాన్ని అందుకున్న షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

■ ఇన్స్పెక్టర్ను అభినందించిన సి.పి ఆనంద్




**జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 22 :**

విధులలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన షాద్ నగర్ డిటెక్టివ్ ఇనిస్పెక్టర్ వెంకటేశ్వర్లకు హైదరాబాద్ సి.పి ఆనంద్ శుక్రవారం బంగారు పతకాన్ని, నగదు పురస్కారాన్ని అందజేశారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జ్ఞాపకార్థం ఎడ్యుకేషనల్ సొసైటీ తన సేవలను గుర్తించి ప్రతిష్టాత్మక బంగారు పతకాన్ని, నగదు పురస్కారాన్ని అందించడం తనకు గౌరవంగా, ఆనందంగా ఉందని డి.ఐ వెంకటేశ్వర్లు అన్నారు.ఈ బంగారు పథకాన్ని అందుకోవడంలో తన ఉన్నతాధికారుల మార్గదర్శకలను పాటించి, వారి సూచనల మేరకు విధులను నిర్వహించడం వల్లే పురస్కారం లభించిందని అన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు...

## శ్రీవర్ధన్ రెడ్డితో కొత్తూరు మండల బిజెపి నాయకుల భేటీ

■ స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన నాయకులు



**జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 22 :**

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిని కొత్తూరు మండల బిజెపి ప్రముఖ నాయకులు, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి శుక్రవారం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల మండల కమిటీలో ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన నాయకులను శ్రీవర్ధన్ రెడ్డి అభినందించారు. అదేవిధంగా మండల పార్టీ సంస్థాగత అంశాలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళికలపై సమగ్రంగా చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మోసపూరితమని ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించాలని శ్రీవర్ధన్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు శివలింగం, కుమారు, గణేష్ ముదిరాజ్ ,శ్రీనివాస్, విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన మాజీ సర్పంచ్

**జయభేరి, డిండి :**

డిండి మండలం తవక్లాపూర్ గ్రామంలో వారం రోజుల క్రితం చనిపోయిన బంతి ఆంజనేయులు కుటుంబాన్ని తవక్లాపూర్ BRS పార్టీ మాజీ సర్పంచ్ పొనగంటి అలివేలు కృష్ణయ్య వారి కుటుంబానీ పరామర్శించి వారి కుటుంబనికి తన వంతు ఆర్థిక సహాయం మూడు వేల 3000 /రూపాయలు ఆర్థిక సాయం చేసినారు. ఈ కార్యక్రమంలో మద్దెల వెంకటేష్, చనమోని తిరుపతయ్య, చనమోని ఆంజనేయులు సిమర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తాం

**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 22:**



అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రంగా కన్వెన్షన్ హాల్లో ఆహార భద్రత నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో 1647 నూతన రేషన్ కార్డులను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా 7320 యూనిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డులను అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. పేదోడి కడుపునిండాలి, కడుపునిండా అన్నం తినాలని ఉద్దేశంతో ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు.

గత ప్రభుత్వంలో పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వలేదని అన్నారు . ఆదాయం గల రాష్ట్రాన్ని పాలించి అప్పుల రాష్ట్రంగా రేవంత్ రెడ్డి కి అప్పచెప్పితే ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చెయ్యాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో 3700 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు పనులు నడుస్తున్నాయని అన్నారు .ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని అన్నారు రానివాళ్లు అధైర్య పడద్దని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని, ప్రతి ఒక్క పేదోడికి రేషన్ కార్డును అందజేస్తామని అన్నారు. రేషన్ కార్డు లేని వారు మీ సేవలో దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే రేషన్ కార్డును అందజేస్తామని అన్నారు .ఆలేరు నియోజకవర్గంలో 24 గంటలు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలను పర్యవేక్షిస్తూ రాష్ట్రంలో నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతానని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గం రెండవ స్థానంలో ఉందని అన్నారు.

అందులో అందుకు అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు .గత ప్రభుత్వాలు నీళ్లు, నిధులు, నియామకం అని చెప్పి ఎలాంటి పనులు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఆరు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రేషన్ కార్డు బియ్యంకే పరిమితం కాకుండా పది లక్షల ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు, 500 కే సిలిండర్ అనేక సంక్షేమ పథకాలు ముడిపడి ఉన్నాయని అన్నారు. గ్రామాల్లో 90 శాతం మందికి రేషన్ కార్డులు అందజేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ పి. జానయ్య ,తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరూపల ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఓ బి సి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, బొత్త రాములు, పన గట్ల సుదర్శన్ ,యూత్ మండల అధ్యక్షుడు వల్లపు రమేష్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు ,జిల్లా నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, బో రెడ్డి హనుమంత రెడ్డి టౌన్ అధ్యక్షుడు బొ రెడ్డి మహిపాల్ రెడ్డి, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసులని అడ్డం అడ్డుపెట్టుకొని ఉద్యమాలను ఆపలేరు

**జయభేరి, దేవరకొండ :**

ప్రజాసమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తూ ఈరోజు సెక్రటేరియా ముట్టడికి వెళ్లకుండా అడ్డుకొని ముందస్తు అరెస్టు చేసిన దేవరకొండ పోలీస్ స్టేషన్ తరలించడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసులని అడ్డం అడ్డుపెట్టుకొని మా బీజేపీ యొక్క ఉద్యమాలను ఆపలేరు మీరు అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకుండా రాజకీయ పబ్బం గడుపుతూ అధికారం చలాయిస్తూ పోలీసులను అడ్డం పెట్టుకొని మా యొక్క ఉద్యమాలను ఆపలేరు మీరు ఇచ్చిన హామీలు నెరవేరేంతవరకు మా యొక్క పోరాటం ఆగదు, అరెస్ట్ అయిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు వసుకుల సుధాకర్, మాజీ పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పగిళ్ల సాగర్ , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, పోలగొని గణేష్, ముంత రామకృష్ణ తగలు ఉన్నారు.

## వృక్షో రక్షితం రక్షిత అనే సూక్తిని పాటిస్తున్న విశ్రాంత ఉద్యోగి



**జయభేరి, దేవరకొండ :**

స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం దేవరకొండ కార్యదర్శి అంకం చంద్రమౌళి రిటైర్డ్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వృక్షో రక్షిత రక్షితం అనే సూక్తిని పాటిస్తూ వాతావరణ కాలుష్యం జరుగకుండా గత 13 సంవత్సరాలనుండి తన ఇంటి ఆవరణలో, ఇంటి చుట్టూ కానుగు, వేప, గన్నేరు, ఉసిరి, పారిజాతం,మామిడి, తిప్ప తీగ, శంకు, కరివేపాకు, మందారం, తులసి, నూరు వరహాలు, బొడ్డు మల్లె, పచ్చపూలు, కలమంద మొదలగు 20 రకాల చెట్లు, మొక్కలు నాటి వాటిని కుటుంబ సభ్యులతో కలిసి పరిరక్షణ చేస్తున్నారు. వారిని పలుకరించగ నాకు చిన్నప్పటి నుండి మొక్కలంటే చాలా ఇష్టం అన్నారు. తాను పనిచేసిన పాఠశాలలో కూడ సిబ్బంది సహకారంతో చెట్లు నాటి పరిరక్షించే వాడిని అన్నారు. వారి ఇంటి పరిసరాలను పరిశీలిస్తే నిజంగా మనము ఊరిలో వున్నామా అడివిలో వున్నామా, తోటలో వున్నామా అనిపిస్తుంది.తమ పెన్షనర్స్ భవనంలో కూడ మొక్కలు నాటి పరిరక్షణ చేస్తున్నారు. మొక్కలను, చెట్లను నాటి వాటిని మనము కాపాడి పరిరక్షిస్తే అవి మనకు అక్షిజన్ అందించి మనను కాపాడుతాయి అన్నారు చెట్ల ప్రేమికులు అని అతని మిత్రులు తెలియజేసినారు.



## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 22 :**



గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని యాదగిరిగుట్ట సీఐ మాదాసు శంకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గణేష్ మండప నిర్వాహకుల సన్నాహక సమావేశాన్ని ఎస్సై తక్యుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాలను దృఢంగా నిర్మించుకోవాలని, కరెంటు షార్ట్ లు రాకుండా తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, వినాయకుని ప్రతిష్టించే ప్రతి ఒక్క యూత్ వారు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని అన్నారు. గణేష్ నిమజ్జనం చేసే రోజు ఎట్టి పరిస్థితుల్లో అల్లర్లు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని, డీజేలు పెట్టరాదని, అత్యవసర పరిస్థితుల్లో 100 కి డయల్ చేయాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద భక్తి పాటలు భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లి విరిసేలా నిర్వాహకులు కృషి చేయాలని, మండపాల వద్ద రాత్రి సమయంలో నిర్వాహకులతో ఒకరు బస చేయాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలతో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో మతసామరస్యాన్ని కి ప్రత్యేకగా వేడుకలు జరిగేలా అందరూ కృషి చేయాలని అన్నారు. యువత డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను ఆగం చేసుకోవద్దని అన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ కలిసికట్టుగా డ్రగ్స్ ,గంజాయి లాంటి వాడకుండా యువకులు, గ్రామస్తులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటలిజెన్స్ ఎస్సై మహమ్మద్ ఉస్మాన్, ఏఎస్ఐ బాల నరసింహ, హెడ్ కానిస్టేబుల్ ప్రదీప్, పోలీసులు మీరా హుస్సేన్, శివ, నరసింహ, నిరంజన్, క్రాంతి, సాయి, ప్రవీణ్, స్వామి, నాయకులు మోహన్ బాబు, భాస్కర్ నాయక్, రాజారాం నాయక్ ,బాబు నాయక్, బాలు యాదవ్, నిఖిల్ గౌడ్, వంగరి ప్రసాద్, అన్ని మతాల పెద్దలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, డీజే నిర్వాహకులు, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి



జయభేరి, దేవరకొండ :

బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు హైదరాబాదులోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న BC ల సత్యాగ్రహ దీక్షకు బీసీలు అందరూ స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా తరలిరావాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన బీసీలను రాజకీయ పార్టీలు నేటికీ మోసం చేస్తూనే ఉన్నాయి ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు బీసీల గురించి గళం విప్పినప్పటికీ కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ గురించి ఎందుకు చట్టం చేయలేకపోతున్నారు, బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ రాజకీయ పార్టీలు పబ్బం గడుపుతున్నారు తప్ప బీసీలకు న్యాయం జరిగే దిశగా ఏ ప్రభుత్వం కూడా శాశ్వత పరిష్కారం తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు బీసీలు అంటే రాజకీయ పార్టీలకు ఓట్లు వేసే ఓటు బ్యాంకు గానే పార్టీలు బీసీలను చూస్తున్నారు జనాభాలో అత్యధికంగా ఉన్నప్పటికీ బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో తగ్గట్టుగా రిజర్వేషన్లు కల్పించట్లేదు. ఎందుకు ప్రభుత్వాలు బీసీలపై కపట ప్రేమ చూపించి బీసీలను మోసం చేస్తున్నారు అందుకే ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో సత్యాగ్రహ దీక్షను పార్టీలకు అతీతంగా బీసీ మేధావులు విద్యార్థులు సంఘాలు విచ్చేసి మద్దతు తెలుపుతూ విజయవంతం చేసి రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లేటి భాస్కరాచారి,వరికుప్పల శ్రీను ఆర్మీ, ఎండి అబ్దుల్ కలాం,రెడ్డి కోటేశ్వరరావు, ముషిని వీరయ్య సుధాకర్ చారి, రెడ్డి యాదయ్య, దామర షాంసన్ , గద్దెల సుందర్, జూలూరి రేణు గౌడ్, వంగూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## అక్రమంగా గ్రావెల్ దందా.. పట్టించుకునే వారేరి?

- పకృతి సంపద లూటీ చేస్తున్న అక్రమార్కులు
- నిద్రమత్తులో రెవిన్యూ అధికారులు
- జాడలేని ఫారెస్ట్ అధికారులు

జయభేరి, వాజేడు, ఆగస్టు 22 :

వాజేడు మండల పరిధిలోని ఏడ్జెర్లపల్లి గ్రామంలో అక్రమ గ్రావెల్ తోలకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.అంత మా ఇష్టం మాకు అడ్డుచెప్పే అధికారులేవరూ అంటూ గ్రావెల్ మాఫియా రెచ్చిపోతున్నారు.అధికారులు ఉన్నారా? లేకా అక్రమార్కులతో జత కట్టారా అంటూ స్థానికులు మండిపడుతున్నారు.సామాన్య ప్రజలకు మాత్రం రూల్స్ చెప్పే అధికారులు ఇప్పుడెందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నిస్తున్నారు.అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ పిచ్చ లైట్ తీసుకున్నారు.గ్రావెల్ మాఫియా సైతం అటు అధికారులకు ఇటు విలేకరులకు భయపడేది లేదని అంటున్నట్లు వినికిడి.. లక్షలాది రూపాయల ప్రజా పకృతి సంపద అనుమతులు లేకుండానే కొల్లగొడుతుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





## ఉత్తమ సేవలు అందించి ఆదర్శంగా నిలిచిన ఉద్యోగులు

జయభేరి, దేవరకొండ :

ఆర్టీసీ డిపో పరిధిలో జూలై మాసానికి సంబంధించి ఉత్తమ సేవలు అందించి ఆదర్శంగా నిలిచిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం డిపోలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఐ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఆదర్శ ఉద్యోగులుగా నిలిచిన వారికి అవార్డులు అందజేసి అభినందనలు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రయాణికులకు ఇదే స్ఫూర్తితో ఉత్తమ సేవలు అందిస్తూ ముందుకెళ్లాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ కండక్టర్లు, డ్రైవర్లు, ఇతర ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. ఇదేవిధంగా ఇకముందు కూడా ఉత్తమ సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలవాలని పలు సూచనలు చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం.ఎఫ్ వెలుగు కృష్ణయ్య వెల్ఫేర్ బోర్డు మెంబర్లు పాపరాజు, సమద్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు. అవార్డ్ గ్రహీతలు : బెస్ట్ కండక్టర్స్ ఎండీ సలీముద్దీన్,కే అశోక్, కుమార్, ఆర్ శ్రీనివాసులు, వి శ్రీనివాసులు, టీఎస్ రెడ్డి, ఎన్ జనార్ధన్, ఎస్కే చాంద్ పాషా. ఉత్తమ టూరిజం ఎంప్లాయ్ : ఎస్. సింహాద్రి. బెస్ట్ టిమ్ డ్రైవర్స్ : ఎస్ వెంకటయ్య, ఎండి సాబేర్,ఎండి జహంగీర్. ఉత్తమ డీజిల్ పొదుపు చేసిన డ్రైవర్లు : వీవిరెడ్డి, ఏ రమేష్, కే నగేష్, ఎం శ్రీనివాసులు, ఎండి నిరంజన్, వి హనుమంతు, ఆర్ శంకర్, రామాంజిరెడ్డి, జె యాదయ్య, వై యాదగిరిరెడ్డి. బెస్ట్ మెకానిక్స్ : జి ఎస్ రెడ్డి, సురేందర్ లు అని డిపో మేనేజర్ తెలియజేసినారు.

# పనుల జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే

- ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- అంగన్వాడి, మహిళా సంక్షేమ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన



జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 22 :

పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఎమ్మెల్యే శంకర్. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు. జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా ఫరూక్ నగర్ మండల పరిధిలోని అన్నారం గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పనుల జాతర కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. శుక్రవారం ఎంపీడీవో బన్సీలాల్ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్వాడి, మహిళా సంక్షేమ భవనాల నిర్మాణాలకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సామూహిక ఇంకుడు గుంతను ప్రారంభించారు. అనంతరం మల్టీపర్పస్ వర్కర్లను, వందరోజుల ఉపాధి హామీ పనులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ; ప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, నిధుల ఆటంకాలు ఎన్ని ఎదురైన వాటన్నింటిని అధిగమిస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గత పాలకులు ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజలకు అవసరమైన అన్ని అంశాలను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ కార్యాలయం వద్ద రైతులతో ఆందోళన



జయభేరి, చర్ల, ఆగస్టు 22 :

సత్యనారాయణపురం, చర్ల సొసైటీలలో రైతులకు సాగుకు సరిపడ యూరియా ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ ల అధ్వర్యంలో శుక్రవారం సత్యనారాయణపురం సొసైటీ కార్యాలయం వద్ద స్థానిక రైతులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతరావు మాట్లాడుతూ రైతుసోదరులకు అమలుకాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి, నేడు రైతులకు కనీసం ఎరువులు కూడా అందించకుండా, కనీసం ముందుచూపు లేకుండా యూరియా నిల్వలు పెట్టకుండా, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీ పూటకో ప్రకటనలతో రైతులను తీవ్ర గందరగోళంలోకి నెట్టడమే పనిగా పెట్టుకున్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూరియా కొరతే లేదంటూ యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడిన వారు రైతులే కాదని, వ్యవసాయ శాఖ మంత్రి అంటున్నారు. ఇకనైనా రైతులను మభ్యపెట్టే మాటలు మానుకొని రైతులకు తక్షణమే యూరియా సరిపడ పంపిణీ చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, సూర్యనారాయణ రాజు, దినసరపు భాస్కర్ రెడ్డి, పంజా రాజు, తడికల బుల్లెబ్బాయి, నియోజకవర్గ యూత్ నాయకులు కాకి అనిల్, మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య ఎస్సీ సెల్ అధ్యక్షులు కుంభతిని రాము, బీసీ సెల్ అధ్యక్షులు గోరెంట్ల వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు, యూత్ అధ్యక్ష కార్యదర్శులు ఆంబోజి సతీష్, కుప్పాల నిరంజన్, కట్టం కన్నారావు, సాదిక్ గాదంశెట్టి కిషోర్, ఎడ్ల రామదాస్, కోటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం భూములపై సమగ్ర విచారణ చేపట్టాలి

- గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



జయభేరి, వెంకటాపురం, ఆగస్టు 22 :

షెడ్యూల్ ప్రాంతంలోని ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సమగ్ర విచారణ జరిపించాలని జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గతంలో ములుగు జిల్లా సబ్ కలెక్టర్ గా విధులు నిర్వర్తించిన విపి గౌతమ్ ప్రభుత్వ భూములకు సరిహద్దుల్లో దిమ్మలను ఏర్పాటు చేస్తే,ఆ ప్రభుత్వ భూములు నేడు గిరిజనేతరులు భూకబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు.1/70 చట్టాల విరుద్ధంగా రియల్ ఎస్టేట్ చేస్తున్న గిరిజనేతరుల వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములపై సమగ్ర విచారణ జరిపించి భావితరాల ఆదివాసిల భవిష్యత్తు కోసం కాపాడాలని కోరారు.లేని పక్షంలో జిఎస్పి సంఘం ఆధ్వర్యంలో పూర్తి ఆధారాలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి రాస్తరోకో నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్, నాయకులు పూనెం మునీశ్వరరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు

- 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం





జయభేరి, దేవరకొండ :

100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మేడమ్ సూచనల మేరకు, దేవరకొండలోని ZPHS బాలుర పాఠశాలలో స్ట్రే డాగ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. టీకా యొక్క ప్రాముఖ్యతను తెలియ చెబుతూ, వీధి కుక్కలు,పెంపుడు కుక్కలతో ఎలా ప్రవర్తించాలో విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం ముఖ్యంగా, ఈ కార్యక్రమంలో వీధి కుక్కలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ RDO రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్, వెటర్నరీ డిపార్ట్మెంట్ JD వెటర్నరీ డాక్టర్లు నాగయ్య, ధనలక్ష్మి , సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, మున్సిపల్ మేనేజర్ రాకేష్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, వార్డు ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది వెటర్నరీ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహస్వామి కృప ప్రజలందరికీ ఉండాలి

- సంతాపూర్ లో ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం
- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 22 :

లక్ష్మీ నరసింహ స్వామి కృప ప్రజలందరిపై ఉండాలని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, కేశంపేట మండలం సంతాపూర్ గ్రామ పరిధిలో ఉన్న శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. పానకాల లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి పవిత్రమైన సందర్భాలలో పాల్గొనడం ఎంతో సంతోషదాయకమన్నారు.ఈ వేడుకలో భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొని నరసింహస్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంతపూర్ మాజీ సర్పంచ్ వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, పాపిరెడ్డి గూడెం మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

- ఎస్సై కొప్పుల తిరుపతిరావు




జయభేరి, వెంకటాపురం, ఆగస్టు 22 :

వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు పేర్కొన్నారు. శుక్రవారం వెంకటాపురం పోలీస్ స్టేషన్ లో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలని సూచించారు. గణేశుడు మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మండపం నిర్వాహకులు బాధ్యతగా మెలగాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం అంతర్జాలంలో లేదా మీ సేవ కేంద్రాల ద్వారా వివరాలు నమోదు చేసుకొని స్టేషన్లో సమర్పించాలని తెలిపారు. గణేష్ ఉత్సవాల్లో డీజేలకు ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు.





## సీతారాంపురంలో వైద్య శిబిరం

**జయభేరి, వెంకటాపురం, ఆగస్టు 22 :**
మండలంలోని మారుమూల అటవీప్రాంత గ్రామమైన సీతారాంపురం గ్రామంలో ఏదిర ప్రాదమిక ఆరోగ్య కేంద్రం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ క్రాంతి ఆద్వర్యంలో శుక్రవారం వైద్యశిభిరం నిర్వహించారు. జ్వరంతో బాదపడుతున్న ఇద్దరి నుండి రక్తపూతలు సేకరించి మలేరియా పరీక్షలను చేసారు. సాదారణ జ్వరంగా నిర్ధారించి మందులను అందచేసారు. చిరు వ్యాదులతో బాదపడుతున్న పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందచేసారు. అనంతరం సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు. చిన్న పిల్లలకు తప్పనిసరిగా వ్యాది నిరోదక టీకాలను చేయించుకోవాలని విజ్ఞప్తి చేసారు. గర్బిణి స్త్రీలు ప్రతి నెలా వైద్యశాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని తెలియచేసారు. సుప్రసిద్ధమైన కాన్పు కొరకు తప్పనిసరిగా ప్రభుత్వ వైద్యశాలకు రావాలని సూచించారు. వర్షాకాలంలో ప్రభలే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఇంటి పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. జ్వరం సోకిన వెంటనే ఆర్ ఎం పి లను సంప్రదించకుండా ప్రభుత్వ వైద్యశాలకు రావాలని కోరారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని తెలిపారు. కార్యక్రమంలో. బి.మనోహర్ ఎం ఎల్ హెచ్ పి. కోటిరెడ్డి హెచ్ వో. మోహన్ కృష్ణ హెచ్ ఏ . రాజేష్ హెచ్ ఎ. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు ప్రారంభోత్సవం



**జయభేరి, దేవరకొండ :**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు ప్రారంభోత్సవం లో భాగంగా నేడు ప్రభుత్వం ప్రారంభిస్తున్న పనుల జాతర కార్యక్రమంలో భాగంగా నేడు మైనంపల్లి మర్రిచెట్టు తండా గ్రామాలలో ఇంకుడు గుంతలు పసుల కొట్టం పనులను ప్రారంభించిన ప్రత్యేక అధికారి పాండవుల శంకర్ హాజరైన మైనంపల్లి మాజీ ఎంపిటిసి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నేత కొర్ర రామ్ సింగ్ నాయక్ పంచాయతీ కార్యదర్శులు అంబేద్కర్, కీర్తి, పులిజాల వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు శీను, గణేష్, ఎల్లయ్య, జయలాల్, అంగన్వాడి సిబ్బంది హెల్త్ సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పోలీస్ అకాడమీ సెల్ఫ్ డిఫెన్సె ట్రైనింగ్




**జయభేరి, దేవరకొండ :**
దేవరకొండ ASP మౌనిక ఆదేశాలమేర గత 4 రోజుల నుండి నల్గొండ SP సూచనల ప్రకారం దేవరకొండ లో మహిళా పోలిసులకు సెల్ఫ్ డిఫెన్సె ట్రైనింగ్ ప్రోగ్రాం RK సేవా ఫౌండేషన్ ఉప అధ్యక్షులు కరాటే మాస్టర్ చిత్తనూరు శ్రీను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేపల్లి SI అజ్మీర రమేష్ పాల్గొని మొదటి రోజు నుండి చివరి రోజు వరకు ట్రైనింగ్ నిర్వహణ చూస్తున్న SI మౌనిక కి ప్రశంసిస్తూ, Rk సేవా ఫౌండేషన్ అందించిన సేవలను కొనియాడి అధ్యక్షులు పున్న రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.కరాటే మాస్టర్ చిత్తనూరు శ్రీను శిక్షణ పద్ధతి ఎంతో సునాయసానంగా నేర్పుతూ తక్కువ సమయంలో మెలుకువలు చూపించారు. ఈ సెల్ఫ్ డిఫెన్సె వల్ల మహిళ పోలీసులు వారికి వృత్తిరీత్యా ఇది ఎంతో దోహదం చేస్తాయని. పది మందికి రక్షణకు సహకరిస్తుందని SI రమేష్ తెలిపారు. ట్రైనింగ్ కు ఫౌండేషన్ ఉప అధ్యక్షులు ఎండీ అన్వార్ ఫౌండేషన్ సభ్యులు ఎంతో సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ పొట్ట మునిని అంజన్,ఆకాష్,రామకృష్ణ, మాకబుల్,గుండాల వెంకట్, టీ ప్రతాప్,జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలు

**జయభేరి, భూపాలపల్లి :**
భూపాలపల్లి జిల్లాలో వరుసగా ఫుడ్ పాయిజన్ మరియు కలుషిత నీరుతో విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మొగుళ్ళపల్లి మండలం కోర్కిశాల కస్తూర్బాగాంధీ బాలికల హాస్టల్ లో ఫుడ్ పాయిజాన్ జరిగింది. 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు విద్యార్థినీలు వాంతులు వీరేచనాలు చేసుకున్నారు. నిన్న రాత్రి నుండి ఆరుగురు విద్యార్థినిలు ఈరోజు ఉదయం నుండి మరో నలుగురికి ఫుడ్ ఫాయిజన్ జరగడంతో విద్యార్థినిలకు కస్తూర్బా గాంధీ పాఠశాలలోనే వైద్య చికిత్స అందిస్తున్నారు విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు వైద్యులు, ఇదే క్రమంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ గాంధీనగర్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో కలుషిత నీరు తాగి 11మంది విద్యార్థులు అస్వస్థత గురి అయ్యారు. వారిని హుటాహుటిన జిల్లా కేంద్రంలోని వంద పడకల హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నరు వైద్యులు. జిల్లాలో వరుసగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చోటు చేసుకున్నడంతో పిల్లల తండ్రులందులు ఆందోళనకు గురవుతున్నారు.

# కేటీఆర్ క్యారెక్టర్ లెనోడు.. ఒక డ్రామా అర్టిస్టు

జగ్గారెడ్డి

**జయభేరి, హైదరాబాద్ :**




ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా మాజీ జస్టిస్ సుదర్శన్ రెడ్డి నీ ఇండియా కూటమి ప్రకటించింది. కేటీఆర్.. చిల్లర పార్టీ అని అంటున్నాడు. కేటీఆర్ కి చెప్పదలుచుకున్న. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ నీకు ఇప్పుడు చిల్లర పార్టీ అయ్యిందా అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రం ఇచ్చిన తర్వాత తెలంగాణ ఇచ్చాక..సోనియా గాంధీ ఇంటికి వెళ్లి కలిశారు కదా... అప్పుడు చిల్లర అనిపించలేదా..? అప్పుడు అనిపించనిది..ఇప్పుడు ఎందుకు అనిపిస్తుంది. మీ కుటుంబం వెలిగిపోతుంది అంటే దానికి కారణం కాంగ్రెస్ కాదా..? కాంగ్రెస్ పై మాట్లాడిన కేటీఆర్ క్యారెక్టర్ లెనోడు. సోనియా గాంధీ వల్లనే తెలంగాణ వచ్చింది అని కేసీఆర్ సభలో చెప్పాడు.. ఆ మాట నువ్వు మర్చిపోయావా అని ప్రశ్నించారు. కాగ్రెస్ థర్డ్ క్లాస్ పార్టీ ఐతే.. మీ నాన్న ఆ పార్టీ నుండే కదా పాఠాలు నేర్చుకుంది. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ ఐతే..మీ నాన్న కూడా థర్డ్ క్లాసే కదా..? థర్డ్ క్లాస్ నుండే కదా.. నువ్వు రాజకీయ నాయకుడివి అయ్యింది. వందకోట్ల ప్రజలకు స్వతంత్రం తెచ్చిన కాంగ్రెస్ పార్టీని థర్డ్ క్లాస్ అనడానికి మనసు ఎట్లా వచ్చింది. కేటీఆర్.. కాంగ్రెస్ అంటే ఏందో కేసీఆర్ నీ అడిగి తెలుసుకో. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే .. మీ కుటుంబం వేల కోట్లు సంపాదించే అవకాశం రాకుండే. అమెరికా లో జీతం మీదనే బతికే వాడివి నువ్వు నీ కుటుంబం ఏం చేసి బతుకుతుండే నో మరి. సుదర్శన్ రెడ్డి నీ ఉప రాష్ట్రపతి అభ్యర్థి గా పెడితే.. తెలంగాణ బిడ్డగా ఆయనకు ఓటేయాల్సింది పోయి ఉల్టా కాంగ్రెస్ మీదనే ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు.

కేటీఆర్.. కేసీఆర్ వి అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట. కేటీఆర్.. పదేళ్లు మంత్రిగా ఉన్న రాజకీయ మెచ్యూరిటీ రాలేదు. అందుకే మాటకు దొర్లుతున్నాడు. కేటీఆర్.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాడు. కేటీఆర్.. తాత.. నానమ్మ బతికి ఉంటే.. కేటీఆర్ ను పిలిచి తిట్టే వాడు.. చెంప మీద కొట్టేవాళ్ళు. త్యాగాలకు కేటీఆర్ కి విలువ తెలియదు. వీళ్ళంతా డ్రామా ఆర్టిస్టులు. కేసీఆర్ 11 రోజులు దీక్ష చేయగలడా.? తిని దీక్ష చేసినా.. యాక్సెప్ట్ చేసే వాళ్ళు..అప్పుడు పరిస్థితి అది కేసీఆర్ దీక్ష అంత కాంగ్రెస్ డిజైన్. మా వాళ్ళ బాధ మా వాళ్ళది. జానారెడ్డి ముందుండి చేశారు. తెలంగాణ వచ్చి ప్రజలకు బెనిఫిట్ ఏమైందో తెలియదు. కానీ కేసీఆర్ కుటుంబానికి మాత్రం బెనిఫిట్ అయ్యింది . . కేటీఆర్ కి రాజకీయ మెచ్యూరిటీ లేదు. కేటీఆర్ తొందర పడి మాట్లాడి కిషన్ రెడ్డి కి అవకాశం ఇచ్చినట్టు అయ్యింది. సచివాలయం లో నేను చేసిన రివ్యూ చేశా.. దానిపై BRS ఆరోపణలు చేస్తుంది. నేను ప్రతి పక్షం లో ఉన్నా.. అధికారంలో ఉన్నా మొగొన్నే. సచివాలయం లో దందా చేస్తే తప్పు కానీ.. ప్రజల కోసం సమీక్ష చేస్తే తప్పా. మళ్ళీ చేస్తా. మీ లెక్క కొడుకు.. అల్లుడు.. బిడ్డలు పంచుకున్నట్టు పంచుకున్నానా..? నిధులు తీసుకోవాలి కదా. గెలుపు ఓటమి కాదు.. నేను కూడా రాజకీయ నాయకున్నే కదా..? కిషన్ రెడ్డి మంచోడు.. సౌమ్యుడు . ప్రాబ్లం ఏంటంటే.. ఆయన కూడా స్క్రిప్ట్ లీడర్ అని అన్నారు. ప్రచారక్ రాసి ఇచ్చింది చదువుతారు. పొలిటికల్ స్పీచ్ లు ఇవ్వలేడు. యూరియా మీరు ఇవ్వకుండా .. మాట్లాడితే ఏం లాభం. కాంగ్రెస్ నీ బదనం చేయాలని ఎరువులను అడ్డం పెట్టుకుని బీజేపీ డ్రామా ఆడుతుంది. కేంద్రమే ఇవ్వాలి యూరియా.. వేల కోట్లు రైతులకు ఇచ్చే రేవంత్ రెడ్డి కి.. రువులు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఏదైనా ఇబ్బంది ఉంటద..? రైతుల ముసుగులో బీజేపీ.. brs కార్యకర్తలు వస్తారు. పోలీసులు లాఠీలకు పని చెప్పకండి. రైతులకు విషయాన్ని చెప్పండి. రాజకీయ పార్టీలు కుట్రలు చేస్తాయి. రైతులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

# కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని ఫీజుల పెంపు

**జయభేరి, హైదరాబాద్ ఆగస్టు 22 :**
ఇంజినీరింగ్, వృత్తివిద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై రాష్ట్ర ప్ర భుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని ఫీ జులు నిర్ధారించాలని నిర్ణయించింది. ఈ మేర కు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనలవైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాల్ని పరిగణలోకి తీసుకోనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజిల్లో విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ ఎలా ఉన్నాయి? అనే అంశాలపైనాదృష్టి సారించనుంది. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనలను ఏ మేరకు అమలు చేస్తున్నారనే అంశాలను పరిశీలించిన తర్వాతే కళాశాలల్లో ఫీజులను నిర్ధారించనున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు నిబంధనలకు సవరణలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బోధనా ప్రమాణాలు, నిబంధనలు అమలు ఆధారంగా ఫీజుల పెంపునకు అనుమతి ఇచ్చింది. నాణ్యమైన బోధన, ప్లేస్‌మెంట్లు, విద్యార్థుల హాజరు, పరిశోధనలకు ప్రోత్సాహం ఆధారంగా ఫీజుల పెంపునకు పచ్చ జెండా ఊపింది. ఆధార్ ఆధారిత చెల్లింపులు, నిబంధనల అమలు ఆధారంగా ఫీజుల పెంపునకు అవకాశం కల్పించింది. అయితే ఈ ఏడాది పాత ఫీజులనే కొనసాగించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఫీజులు పెంచాలని కొన్ని కళాశాలలు హైకోర్టును ఆశ్రయించగా కాలేజీల ఫీజుల నిర్ధారణ కోసం సమర్పించిన ప్రతిపాదనలపై ఆరు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని టీఏఎఫ్ఆర్సీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఈ క్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాల కిష్టారెడ్డి, మెంబర్ సెక్రటరీగా ఆచార్య శ్రీరాం వెంకటేష్‌తో పాటు మరో ఆరుగురిని సభ్యులుగా ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లో విధానాలను పరిశీలించి సిఫారసులు చేసింది. వీటి ఆధారంగా ఫీజు నిబంధనలకు సవరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కాగా రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇంజినీరింగ్‌తో పాటు అన్ని ఉన్నత విద్యా కోర్సులకు గతంలో ఉన్న ఫీజులే అమలు కానున్నాయి. ఎప్‌సెట్ సహా లాసెట్, ఎడ్‌సెట్, పీజీఈసెట్, ఐసెట్, పీఈసెట్‌ల కౌన్సెలింగ్ గత ఏడాది ఫీజులతోనే నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. దీనిని బట్టి బీటెక్, బీ ఫార్మసీ, ఎంఫార్మసీ, ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, బీఈడీ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, బీపీఎడ్, డీపీఎడ్ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు పాత ఫీజులే వర్తించనున్నాయని సమాచారం.




# మహిళా శక్తిని చాటుతూ తెలంగాణలో మార్పు తీసుకురావాలి

- రానున్న కాలంలో బీజేపీని గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపు

**జయభేరి, హైదరాబాద్, ఆగష్టు 22:**
మహిళా శక్తిని చాటుతూ తెలంగాణలో మార్పు తీసుకురావాలని, రానున్న కాలంలో బీజేపీని గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు.. చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో బీజేపీ మహిళా సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు గారు మాట్లాడుతూ మహిళా సమ్మేళనానికి ఇంత పెద్దఎత్తున మహిళలు సభకు తరలివచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.పర్యటనలో భాగంగా గ్రామంలో మహిళా రైతు కూలీలను కలిసి, “5 కిలోల ఉచిత బియ్యం ఎవరిస్తున్నారు?” అని అడగగా--- ప్రతి ఒక్కరూ “మోదీ గారు” అని సమాధానం ఇచ్చారు.ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ముద్రా రుణాలు వంటి పథకాల ద్వారా మహిళలకు సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చింది. మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం, ఆడబిడ్డల పెళ్లికి రూ.1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పింది. 18 ఏళ్లు నిండిన యువతులకు స్కూటీ ఇస్తామని హామీ ఇచ్చింది.

కానీ ఈ వాగ్దానాలు అమలు కాలేదు.రైతులకు రైతుభరోసా కూడా ఇవ్వడం లేదు.త్వరలో సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికలు రానున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, మోసాలకు బుద్ధి చెప్పేలా, నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యతను, చేస్తున్న సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని బీజేపీని గెలిపించాలి.దేశాన్ని ముందుకు తీసుకువెళ్ళేది మహిళలే.మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది.ప్రధానమంత్రి జన్ ధన్ యోజనతో మహిళలకు బ్యాంక్ ఖాతాలను ప్రారంభించింది.చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించింది.గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం ద్వారా మహిళా శక్తికి గౌరవం ఇచ్చింది.ఉజ్వల యోజనతో పేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందిస్తోంది.బేటీ బచావో, బేటీ పడావో కింద బాలికల రక్షణ, విద్యా ప్రోత్సాహం అందిస్తోంది. ముద్రా యోజన ద్వారా మహిళలకు పూచీకత్తు లేకుండా వ్యాపార రుణాలు అందజేస్తోంది. డప్ ఇండియా మిషన్ - మహిళా వ్యాపారవేత్తలకు పెట్టుబడి కోసం రుణాలు మంజూరు చేస్తోంది.ముద్రా యోజన కింద సూక్ష్మ, చిన్న తరహా వ్యాపారాలు చేసే మహిళలకు రుణాలు మంజూరు చేస్తున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు.కేవలం RTC బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. అది కూడా బస్సుల సంఖ్య తగ్గించి, ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తోంది.కాబట్టి మహిళా శక్తిని చాటుతూ తెలంగాణలో మార్పు తీసుకురావాలి. రానున్న కాలంలో బీజేపీని గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.





## పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో

**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 22:**
తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమాన్ని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించినట్లు తెలిపారు. ఉత్తమ పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కూరెళ్ళ నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నలగంటి వెంకటయ్య ని పరామర్శించిన జాలే నరసింహారెడ్డి



**జయభేరి, చందంపేట :**
చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికీ చెందిన నలగంటి వెంకటయ్య కడుపులో నొప్పి కారణంగా ఆపరేషన్ చేయించుకొని దేవరకొండ పట్టణంలోని సాయి సంజీవిని ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని నేడు ఆసుపత్రికి చేరుకొని వెంకటయ్య ని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన నాయకులు జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు PACS చైర్మన్ ఆయన వెంటా మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, తిరుపతయ్య, డీలర్ శంకర్, రవి, అంజి, మహేష్, శ్రీను, తదితరులు ఉన్నారు.

## కూకట్‌పల్లి బాలిక హత్యకేసులో వీడని మిస్టరీ



**జయభేరి, హైదరాబాద్ ఆగష్టు 22 :**
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కూకట్‌పల్లి బాలిక హత్యకేసులో మిస్టరీ వీడడంలేదు. 5 రోజులు గడిచినా ఇంకా నిందితుడి ఆచూకీ లభించలేదు. నిందితుడు బాలికను చంపి ఆధారాలు లేకుండా చేశాడు. బాలిక తల్లిదండ్రులు, స్థానికులతో పాటు అనుమానితులను కూకట్‌పల్లి పోలీసులు విచారిస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. సహస్ర హత్యకేసులో మహిళ ప్రమేయంపై తండ్రి కృష్ణ అనుమానం వ్యక్తం చేశాడు. బిల్డింగ్‌లోని వారే చంపారంటూ సహస్ర తండ్రి ఆరోపణలు చేస్తున్నాడు. తనపై కూడా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డాడు. తన కూతుర్ని తాను చంపితే రోడ్ల మీద పిచ్చోడిలా ఎందుకు తిరుగుతానని ప్రశ్నిస్తున్నాడు. తన కూతుర్ని చంపింది ఎవరో తనకు తెలియాలని, ఐదు రోజులుగా నరకయాతన అనుభవిస్తున్నానని తండ్రి కృష్ణ బాధను వ్యక్తం చేశాడు.



## ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చిన పెద్ది.. కారణం స్పెషల్ సాంగ్‌లో ఆ స్టార్ హీరోయిన్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తాజా చిత్రం పెద్ది. ఈ చిత్రంపై భారీ అంచనాలే ఉన్నాయి. రామ్ చరణ్ చివరిగా శంకర్ దర్శకత్వంలో వచ్చిన గేమ్ ఛేంజర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన ఈ సినిమా తర్వాత చరణ్ అభిమానులు అతడి నుంచి ఓ మాస్ పాన్ఇండియా హిట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఉప్పెన సినిమాతో సంచలనం రేపిన దర్శకుడు బుచ్చిబాబు సానా తో కలిసి కొత్త సినిమా ప్రకటించాడు చెర్రీ. తన మొదటి సినిమాతోనే రూ.100 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి పేరు తెచ్చుకున్న బుచ్చిబాబు, ఈసారి రామ్ చరణ్‌తో భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాకు పెద్ది అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఖరారు చేశారు. రీసెంట్‌గా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తోంది. షూటింగ్ జెట్ స్పీడ్‌తో జరుగుతుండగా, ఈ సినిమాపై పలు ఆసక్తికర రూమర్లు ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమాలో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నారని, అందులో చరణ్‌కు జతగా ఓ స్టార్ హీరోయిన్‌ను తీసుకున్నారన్న వార్త వైరల్ అవుతోంది. అయితే ఆమె ఎవరనేది అధికారికంగా ప్రకటించనప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం గట్టిగా వినిపిస్తున్న పేరు సమంత. “పుష్ప” లో “ఉ అంటావా మామ” అంటూ అదిరిపోయే డాన్స్ చేసి జనాన్ని ఊపేసిన సమంత ఇప్పుడు చరణ్ పక్కన స్టెప్పులు వేయనున్నట్లు ఇండస్ట్రీ టాక్. బాలీవుడ్ నుంచి హీరోయిన్ కాబోలు అని కొందరు అనుకుంటున్నప్పటికీ, టాలీవుడ్ నుండి సమంతే దాదాపుగా కన్ఫర్మ్ అంటున్నారు ఫ్యాన్స్. సమంత, రామ్ చరణ్ కాంబోలో వచ్చిన రంగస్థలం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇంతకీ ఈ స్పెషల్ సాంగ్‌కి సంగీతం అందించేది ఎవరో తెలుసా? మ్యూజిక్ మాస్ట్రో ఏ.ఆర్. రెహమాన్ఈ పాటను ఉత్తరాంధ్ర ఫోక్ స్టైల్ లో చిత్రీకరించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఏదైమైనా చరణ్ సమంత కాంబినేషన్ మళ్లీ స్క్రీన్ పై కనిపించనుందా? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

## మీ తమ్ముడిగా పుట్టడం నా అదృష్టం



స్వయంకృషితో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి అశేష ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్నారు మెగాస్టార్ చిరంజీవి. నేడు 70వ వసంతంలోకి అడుగుపెట్టిన చిరంజీవికి సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖుల నుండి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. చిరంజీవి సోదరుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందుగానే తన అన్నయ్యకి ప్రేమపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిరంజీవిగా ప్రేక్షక లోకాన్ని రంజింపచేసి ధ్రువతారగా వెలుగొందుతున్న మా అన్నయ్య చిరంజీవి గారికి ప్రేమపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన తమ్ముడిగా పుట్టడం ఒక అదృష్టమైతే ఆయన కష్టాన్ని చిన్నప్పటి నుంచి చూస్తూ పెరగడం ఒక గొప్ప అనుభవం అని అన్నారు పవన్. చిరంజీవి జీవితం వెల కట్టలేని జీవిత పాఠం. ఒక సాదాసీదా సాధారణ కుంటుంబం నుంచి వచ్చిన చిరంజీవి గారు ఒక అసాధారణ వ్యక్తిగా విజయాలు సాధించి ఎల్లలు దాటి కీర్తిప్రతిష్ఠలు సాధించడం నాకే కాదు నాలాంటి ఎందరికో స్ఫూర్తి ప్రదాత. చిరంజీవి గారు కీర్తికి పొంగిపోలేదు.. కువిమర్శలకు కుంగిపోనూ లేదు. విజయాన్ని వినమ్రతతోనూ.. అపజయాన్ని సవాలుగా స్వీకరించే పట్టుదల ఆయన నుంచే నేను నేర్చుకున్నాను. అన్నిటిని భరించే శక్తి ఆయన నైజం. అందుకే ఆయన ‘విశ్వంభరుడుస..! పితృ సమానుడైన అన్నయ్యకు, మాతృ సమానురాలైన వదినకు ఆ భగవంతుడు సంపూర్ణ ఆయుష్షుతో కూడిన ఆరోగ్య సంపదను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాను అని పవన్ కళ్యాణ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇక మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఆయన నటిస్తున్న విశ్వంభర చిత్ర టీజర్ నిన్న సాయంత్రం విడుదలైంది. ఇది ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇచ్చింది. ఇక ఈ రోజు ఉదయం చిరు అనీల్ రావిపూడి ప్రాజెక్ట్ కి సంబంధించిన అప్‌డేట్ రానుంది. సాయంత్రం బాబీ చిరంజీవి కాంబోకి సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇవ్వనున్నారు. ఇలా చిరంజీవి 70వ పుట్టిన రోజు సందర్భంగా ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇచ్చే ప్లాన్స్ చేస్తున్నారు మేకర్స్.



## సెగలు రేపుతోందంటున్నారే బుట్టబొమ్మ..

టాలీవుడ్ పట్టించుకోకపోవడంతో తమిళం, హిందీపై ఫోకస్ చేస్తున్నారు పూజా. ఈ మధ్యే తమిళంలో సూర్యతో నటించిన రెట్రో డిజాస్టర్ కావడం పూజాకు మరో దెబ్బ. తను గ్యాప్ తీసుకోలేదని.. అలా వచ్చిందంటున్నారు ఈ బ్యూటీ. తెలుగులో ఈ మధ్యే ఓ సినిమా సైన్ చేసారు పూజా. దుల్కర్ సల్మాన్‌తో ఓ సినిమా చేస్తున్నారు.. ఈ మధ్యే సినిమా మొదలైంది. తమిళంలో చాలా బిజీగా ఉన్నారు పూజా. రజినీకాంత్ కూలీ, విజయ్ జన నాయగన్ సినిమాల్లోనూ నటిస్తున్నారు. వీటితో కమ్ బ్యాక్ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. హిందీలోనూ ఆఫర్స్ పర్లేదు. తెలుగులో ఒక్కటంటే ఒకే సినిమా చేతిలో ఉంది.. మరో రెండు చర్చల దశలో ఉన్నాయి. అందులో ఒకటిప్పుడు ఫైనల్ అయ్యేలా కనిపిస్తుంది. విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో నితిన్ హీరోగా ఓ స్పోర్ట్స్ డ్రామా రెడీ అవుతుంది. ఇందులో హీరోయిన్‌గా పూజా హెగ్డేను తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇష్క్ తర్వాత విక్రమ్, నితిన్ కాంబినేషన్‌లో రానున్న సినిమా ఇది. దుల్కర్ సల్మాన్, నితిన్ సినిమాలతో మరోసారి తెలుగులో బిజీ అవ్వాలని చూస్తున్నారు పూజా.



## బుట్టబొమ్మలా ముస్తాబైన అదితి శంకర్

2022లో ముత్తయ్య దర్శకత్వం వహించిన “విరుమాన్” చిత్రంలో నటుడు కార్తీ సరసన కథానాయికగా నటించింది. ఈ మూవీతోనే సినీరంగంలోకి అడుగుపెట్టింది. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. అలాగే తన గ్లామర్ తోనూ ఈ భామ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అంతేకాదు ఇదే సినిమాలో “మధుర వీరన్” అనే సాంగ్ పాడి సింగర్ గానూ అదరగొట్టేసింది. నటిగానే కాకుండా ప్రముఖ నేపథ్య గాయని కూడా.
2022లో తెలుగు చిత్రం ‘ఘని’లో “రోమియోకు జూలియట్‌లా” పాట పాడటం ద్వారా గాయనిగా గుర్తింపు పొందింది. ఆ తర్వాత మావీరన్ చిత్రంలో.. అనేక స్టేజ్ షోలలో సాంగ్స్ పాడి ఆకట్టుకుంది. నటిగా మెప్పిస్తూనే.. మరోవైపు విమర్శలను సైతం స్వీకరిస్తుంది అదితి. ఇటీవలే ఈ చిన్నది బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన భైరవం సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో వదిలిన కొన్ని ఫోటోలు నెటిజన్స్ ను ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోల్లో బుట్టబొమ్మలా ముస్తాబయింది. ఈ ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

## శంకరవరప్రసాద్‌గారు పండక్కొస్తున్నారు



అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర నటుడు చిరంజీవి నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను శుక్రవారం చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా లాంచ్ చేశారు. ‘మెగా 157’ వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ‘మన శంకరవరప్రసాద్‌గారు’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ‘పండగకు వస్తున్నారు’ అనేది ఉపశీర్షిక. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఈ సినిమాను ఓ స్టైలిష్ మాస్ ఎంటైర్టెనర్‌గా దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందిస్తున్నారని శుక్రవారం విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ చెబుతున్నది. కారు వచ్చి ఆగింది.. డోర్ తీసి సిగరెట్ వెలిగిస్తూ, బ్లాక్ సూట్‌లో ఉన్న చిరంజీవి రివీల్ అయ్యారు. కారు దిగి కమాండోల మధ్య నడుస్తుండగా గ్లింప్స్ ప్రారంభమైంది. సిగరెట్ విసిరేస్తున్నప్పుడు టైటిల్ రివీల్ అయ్యింది. అగ్ర నటుడు వెంకటేశ్ వాయిస్ ఓవర్ ఫ్యాన్స్‌లో మరింత జోష్ నింపింది. చిరంజీవి ఎవర్‌గ్రీన్ చరిష్మాన్ను, స్టైల్‌ని అనిల్ రావిపూడి పర్‌ఫెక్ట్‌గా ప్రజెంట్ చేశారనీ, గ్లింప్స్ చివర్లో వచ్చే గుర్రం సీన్ ‘కొండవీటి దొంగ’ను గుర్తు చేసిందనీ అభిమానులు అంటున్నారు. గ్లింప్స్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా చిరంజీవి ఇమేజ్‌ని గుర్తుచేస్తున్నది.
‘చిరంజీవి కంబ్యాక్ తర్వాత, ఆయన మెగా స్వాగ్‌ను మళ్లీ చూడాలనే ఒక కోరిక నాకెప్పట్నుంచో ఉండేది. ఫైనల్‌గా ఆయన్నలా చూపించే అవకాశం నాకే వచ్చింది. చిరంజీవిగారిని మనమంతా ఎలా చూడాలనుకుంటున్నామో అంతకు రెండింతలు రేపు సంక్రాంతికి చూస్తారు. చిరంజీవిగారి అసలు పేరైన శివశంకరవరప్రసాద్‌లో శంకరవరప్రసాద్‌ని తీసుకొని ఈ సినిమాకు ‘మన శంకరవరప్రసాద్‌గారు’ అనే టైటిల్ పెట్టాం. గ్లింప్స్‌కి వాయిస్ ఇచ్చిన విక్టరీ వెంకటేశ్‌గారికి థాంక్యూ. ప్రస్తుతానికి వాయిస్ ఇచ్చారు. వెరీ సూన్ ఎంట్రీ కూడా ఇవ్వబోతున్నారు. వీరిద్దరి కాంబినేషన్ ఎలా ఉంటుందో, రేపు పండక్కి చూస్తారు. ఈ గ్లింప్స్ శాంపిలే.. సినిమాలో ఇంకా చాలా వున్నాయి.’ అని అనిల్ రావిపూడి చెప్పారు. ఇంకా నిర్మాతలు సుస్మిత కొణిదెల, సాహు గారపాటి, మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో కూడా మాట్లాడారు. ఇదిలావుంటే... బ్లాక్‌బస్టర్ ‘వాల్తేరు వీరయ్య’ని చిరంజీవికి అందించిన డైరెక్టర్ బాబీ (కె.ఎస్. రవీంద్ర) దర్శకత్వంలో చిరంజీవి మళ్లీ నటించనున్నారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనున్న ఈ చిత్రానికి సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ని కూడా శుక్రవారం విడుదల చేశారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com